విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, అక్టోబరు 2024

విశ్వవిద్యాలయాల్లో ఖాళీ సీట్లు పీజీ సెట్‌లతో సంబంధం లేకుండా భర్తీ చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పూర్తయిన విద్యార్థులు పిజిసెట్‌తో సంబంధం లేకుండా యూనివర్సిటీలో చేరడానికి అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్‌లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యా లయాల్లో పీజీ సెట్‌కి విద్యాసంవత్సరం 2024, 25 న నిర్వహించారు. దానిలో కేవలం 20,30 శాతం మాత్రమే సీట్లు భర్తీ కావడం జరిగింది. ఇంకా 70,80 శాతం వరకు సీట్లు భర్తీ కాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పీజీ పరీక్ష ఎంట్రెన్స్ రాసి అర్హత పొందిన వారికి మాత్రమే విశ్వవిద్యాలయంలో చదవడానికి అవకాశం కల్పిస్తున్నారు దానివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలలో సీట్లు మిగిలిపోతున్నాయి కావున ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి డిగ్రీ పూర్తి చేసి పీజీ ఎంట్రెన్స్ పరీక్ష రాయని వారికి కూడా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న సీట్లలో చేరడానికి అవకాశం కల్పించి సీట్లను భర్తీ చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి పీజీ సెట్ ఎంట్రన్స్ తో సంబంధం లేకుండా యూనివర్సిటీలో చేరడానికి అవకాశం కల్పిస్తే అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో 100 శాతం సీట్లు భర్తీ అవ్వడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తక్షణమే డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి యూనివర్సిటీలో చేరడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను గతంలో ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని మేము అధికారంలోకి వస్తే తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని తెలిపారు అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ దానిపైన రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం బాధాకరమన్నారు తక్షణమే జీవో నెంబర్ 77ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక విశ్వవిద్యాలయానికి సీనియారిటీ ప్రకారం ఏదైనా పదవి ఇవ్వాలి అలా ఇవ్వకుండా అధికార పార్టీకి సపోర్ట్ గా ఉన్నటువంటి వారికి పదవులు కట్టబెట్టడం సరైనది కాదని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ల ప్రకారం సీనియారిటీ ప్రకారం వైస్ ఛాన్సలర్ గాని రిజిస్టర్ గాని రెక్టార్ గాని పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి పీజీ సెట్ తో సంబంధం లేకుండా విశ్వవిద్యాలయంలో చేరడానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్ వెంకట నాయక్ కోశాధికారి అఖిల్ గుంతకల్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రోహిత్ శివమణి నాయకులు వినోద్ మల్లి మనోజ్ పునిత్ లక్షన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనలకు ప్రోత్సాహం-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 51వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ-సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. జిల్లాలో 2020-23,2023-27 ఇండస్ట్రియల్ పాలసీల్లో 8 యూనిట్లకు గాను రూ.32.62 లక్షలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగల్ విండో పోర్టల్‌లో పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులు నిర్ణీత సమయంలో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం యొక్క ప్రగతిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు మరియు జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామిక పార్కుల స్థాపన ఎంతో అవసరము ఉందని తెలియచేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం. శ్రీధర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళీమోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ఎల్డీఎం నర్సింగరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, డిపిఓ కార్యాలయం ఏవో నాగరాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి వెంకటేష్, సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఐఏ రెప్రజెంటేటివ్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అనంతజిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. టీజీ భరత్‌ను అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయన్ని కర్నూలు నగరానికి వెళ్లి కలిశారు. కర్నూలు నగరంలోని మంత్రి కార్యాలయంలో టీజీ భరత్‌తో మర్యాద పూర్వకం గా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. అనంతలో కూడా మహిళలు ఎక్కువ మంది ఉన్నారని.. వారు పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా.. సరైన ఉపాధి లేదన్నారు. అందుకే అనంతపురంకి సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. వేల మందికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి.. చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకొచ్చిన అన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అనంతపురం వస్తానని అక్కడ అన్ని అంశాలు చర్చించుకుందామని మంత్రి తెలిపారు. అనంత నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నార్పల ఏటీఎంలో చోరీకి యత్నించిన దొంగలు అరెస్టు-రూరల్ డీఎస్పీ వెంకటేశులు

విశాలాంధ్ర-శింగనమల: నార్పల మండల కేంద్రం లోనికూతలేరు వంక సమీపంలో ఈ నెల 18 న అర్ధరాత్రి ఏటీఎం బద్దలు కొట్టి చోరీకి యత్నించిన దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్ర వారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో డీఎస్పీ వెంకటేశులు, సీఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్‌లు తెలిపిన వివరాల మేర కు మండల కేంద్రంలోని క్రాసింగ్ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఒక మహిళ నలుగురు వ్యక్తులు అనుమాన స్పదంగా తచ్చాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సాగర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్ళగానే పోలీస్ జీపును చూసి వారు పారి పోవడానికి ప్రయత్నించారు పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా జిల్లాలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు వారు తెలిపారని, వీరిలో ప్రధాన నిందితుడు అనంతపురం పట్టణానికి చెందిన బోయ చిన్నబాబు, అతనికి తోడు గా అనంతపురం కక్కలపల్లి కాలనీకి చెందిన సాకే చిన్న, గార్లదిన్నె మండలం కల్లూరుగ్రామానికి చెందిన ఎరుకల అంజలి,తాడిచర్లకు చెందిన గొర్ల శంకర్, అనంతపురం కు చెందిన బోయ సాయి ప్రేమలను రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అరెస్టు చేసినట్లు డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్ తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్సాలకు అలవాటు పడిన వీరు గ్రూపులుగా ఏర్పడి గత కొంతకాలంగా అనంతపురం పరిసర ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతూ నిర్మానుష్య ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లడం ఆటోల సామాన్లను దొంగలించడం, గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లడంతోపాటు పలు చిల్లర దొంగతనాలకు పాల్పడేవారని,ఇందులో భాగంగానే నార్పలలో ఈ నెల 18వ తేదీ న ఏటీఎం పగలగొట్టి చోరీకి ప్రయత్నం చేశారని,అంతలోనే బీట్ కు వచ్చిన కానిస్టేబుళ్ల జీపు సైరన్ శబ్దం విని అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఒక ఆటో, 5 ద్విచక్ర వాహనాలు,వారు చోరీలకు ఉపయోగించే పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వీరిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఏఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు శివకుమార్, దేవకుమార్, పోలీస్ సిబ్బంది రాఘవేంద్ర, సాకేహరి, అనిల్, అమర్,జగదీష్ నాయక్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: స్థానిక వేకానంద హైస్కూల్‌లో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు లెప్రసీ పైన డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు, మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీడ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఎంఎల్‌హెచ్‌పి సబిహా వివేకానంద హై స్కూల్ కరస్పాండెడ్ ప్రతాప్ రెడ్డి వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో దాసా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు, మండల పరిధిలోని ఆయ గ్రామాల పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు సమావేశానికి హాజరై ఈ సమావేశంలో ఆయా శాకాల చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి శాఖల వారీగా సర్వసభ్య సమావేశంలో వివరించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు హాజరు కావాలన్నారు.

బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



విశాలాంధ్ర-యాడికి: ఉన్నత పాఠశాలలో 2002లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం దాతృత్వం చాటుకున్నారు. యాడికి మండల కేంద్రంలోని ఆసుపత్రి కాలనీలో నివాసముంటున్న గూండా నాగరాజు కుటుంబంలోని ముగ్గురు కుటుంబ సభ్యులకి పక్షవాతంతో బాధ పడుతున్న విషయాన్ని పత్రికల్లో కథనాలకు స్పందించి రూ.10 వేలు అందజేశారు. యల్లనూరు మండలానికి చెందిన తలారి ప్రణతి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గూండా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండా నారాయణ స్వామి, విశ్వనాథ్, సురేష్, జనార్ధన్, చాంద్ భాషా, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో పర్యటించిన ఉద్యాన అధికారి

విశాలాంధ్ర-బెలుగుప్ప: గంగవరంలో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం. కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఉద్యాన శాఖ అమలు చేసే 2024-25 సంబంధించి ఎంఐడి హెచ్- కొత్త పండ్ల తోటల విస్తరణం కింద దానిమ్మ, అరటి, బొప్పాయి-విడిపూల సాగు హైబ్రిడ్ బంతిపూలు, ఆర్‌కెవివైలో హైబ్రిడ్ వెజిటబుల్ సీడ్ కింద-ఉల్లి, బెండ, వంగ ఇతర హైబ్రిడ్ కూరగాయల సాగు చేసిన వారికి హెక్టార్ కి రూ.3 వేలు, ప్యాక్ హౌసు ఫారం పాండు, కమ్యూనిటీ ఫారం పాండ్లు 40 నుంచి 50% రాయితీ అందించడం జరుగుతుంది. తైవాన్ స్పెయర్లు అందిస్తున్నారని ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని కావాల్సిన రైతులు గ్రామస్థాయిలో ఉన్న ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు.

ఆర్థిక అభివృద్ధి దోహదం-ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నగర-పట్టణ ప్రాంతాల్లోని నివసిస్తున్న నిరుపేదల తయారు చేసినటువంటి వస్తువులను ప్రతి నెలలో మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శనగా ఏర్పాటు చేసి ప్రజలకు వస్తువుల అమ్మి వచ్చిన డబ్బుతో ఆర్థిక అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-మెప్మా ఆధ్వర్యంలో నగరంలోని నగరపాలకసంస్థ కార్యాలయం ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ప్రారంభ కార్యక్రమంలోఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, మెప్మా పిడి విశ్వజ్యోతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో నగర- పట్టణ ప్రాంతాల్లోని నివసిస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను ఇంటి వద్ద తక్కువ పెట్టుబడితో మంచి వస్తువులు నాణ్యతగా తయారు చేస్తారన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడానికి ఈ కార్యక్రమం ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తానే వస్తువులను కొని ఉపయోగిస్తానని, ప్రతి ఒక్కరూ మెప్మా సభ్యులు చేసిన ఉత్పత్తులు కొనాలని తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిమాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అర్బన్ మార్కెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు అర్బన్ మార్కెట్లో విక్రయించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శరీర దానం అన్ని దానాల కన్నా గొప్పది-మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వం మెడికల్ కళాశాల అనంతపురం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్య రావు అధ్యక్షతన అనాటమీ డిపార్ట్మెంట్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డా.ఎస్.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కెడావర్ ఓత్(శవప్రమాణం) కార్యక్రమాన్ని అనాటమీ డిపార్ట్మెంట్ డిసెక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.ఎస్ మాణిక్య రావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే శరీర దానం (దేహదానం) చాలా గొప్పదని, మనం చనిపోతూ కూడా వైద్య విద్యార్థులు చదువుకోవడానికి మానవ అంతర్నిర్మాణ శాస్త్రాన్ని తెలుసుకోవడానికి నాదేహం ఉపయోగపడు తుంది కదా అని ఆలోచించి తన శరీరాన్ని తృణప్రాయంగా చనిపోయిన తర్వాత శరీర దానం చేసి ప్రథమ సంవత్సరం మెడికల్ కాలేజ్ విద్యార్థులు చదువు కోసం దానం చేయడం చాలా గొప్ప విషయమని, ఆ దాతలకు దీనికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు, సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు మెడికల్ కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైద్య విద్యార్థులు అనాటమీ సబ్జెక్టును చాలా క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ప్రతిభ కలిగిన ఆదర్శవంతమైన ఉపాధ్యాయులు ఈ డిపార్ట్మెంట్లో ఉండడం మీ అదృష్టమని, వారి నుంచి వైద్య విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు అపారమైన జ్ఞానాన్ని సముపార్జన చే సుకోవాలని తెలిపారు. మనకు దానం చేసి మీరు నేర్చుకోవడానికి ఉపయోగపడే శవాన్ని పవిత్రంగా చూడాలని, వారిని గౌరవించాలని, వారి పట్ల కృత జ్ఞత కలిగి ఉండాలని, అనాటమీ నేర్చుకోవడానికి శవమే తొలి గురువని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో దేహదానానికి తమవంతు సహాయం అందిస్తున్న సంజీవిని ట్రస్ట్ అధ్యక్షులు రమణారెడ్డిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డా.నవీన్, డా.సంషాద్‌బేగం, డా.షారోన్ సోనియా, డా. తెలుగు మధుసూదన్, ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డా.శంకర్, అనాటమీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డా.నరేంద్రనాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పద్మజ, ట్యూటర్లు పునర్జీవన్ కుమార్, భాను, సంజీవిని ట్రస్ట్ అధ్యక్షులు రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, అనాటమీ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు ఆయేషా, మోనాలిసా, కమలాకర్, ప్రసన్న, అధ్యాపకేతర సిబ్బంది లోకేష్, సుబ్బరాయుడు, కెజియ,అజముద్దీన్,ఆర్టిస్ట్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక బిందెల కాలనీలో శుక్రవారం జంగాల కులస్థలతో బిజెపి ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.రామాంజనేయులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్ పిలుపుమేరకు సభ్యత్వాలు మండల వారీగా కుల సంఘాల పెద్దలను కలసి బేడ, బుడగ జంగా కుల పెద్దలు మిద్దె సుంకన్న, మొతే బిక్షవతి, రామంజి, లింగమూర్తి, మారన్న, సిరిగిరి రవి చంద్రతో సభ్యత్వాలను పూర్తి చేశామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వమైన బిజెపి చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాల గూర్చి వారి దృష్టికి తీసుకు పోగా బేడ, బుడగ జంగాల సంఘాల వారందరూ కూడా సభ్యత్వాలు నమోదు చేయించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా బేడ, బుడగ జంగాల అధ్యక్షులు మిద్ద సుంకన్న మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల నుండి అనేక మైనటువంటి అభివృద్ధి పనులు ప్రజలకు చేస్తున్నారు. కరోనా సమయం నుండి ఇప్పటివరకు ఉచిత బియ్యం ఇస్తున్నారు. వారికి మా బేడ, బుడగ జంగాల సంఘం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని తెలిపారు. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాయకులు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ బిజెపి జిల్లా సంచార జాతుల కన్వీనర్ వీరభద్రయ్య పాల్గొన్నారు.

తండ్రిని హతమార్చిన కేసులో కొడుకు అరెస్ట్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోఈనెల 23 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు వాసవి కళ్యాణ మండపం వెనుక ఉన్న దారిలో వర లక్ష్మీనారాయణ 48 సంవత్సరాలు అనే వ్యక్తిని అతని మొదటి భార్య కుమారుడు కార్తీక్ తండ్రి లక్ష్మీనారాయణను హత మార్చాడు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో సిఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు మృతుడి రెండవ భార్య రమాదేవి ఈనెల 23న ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు దర్యాప్తులో భాగంగా రాబడిన సమాచారం మేరకు కమలపాడు రోడ్డులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ ఈరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, జందార్ రంగనాయకులు, కానిస్టేబుళు హరి, శివశంకర్, రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న జీ తెలుగులో డబుల్‌ఇస్మార్ట్

విశాలాంధ్ర-అనంతపురం: జీ తెలుగులో ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్‌ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ప్రీమియర్‌గా అందిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపం తో డబుల్ ఇస్మార్ట్,ఈనెల 27న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగు లో ప్రసారమవుతుందన్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందన్నారు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడంతో అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుందన్నారు. ఆ అన్వేషణలో హైదరాబాద్ లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్ బుల్ మెమరీ ట్రాన్స్ ఫర్ జరుగుతుందన్నారు.ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే అన్నారు. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారన్నారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్‌ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ నెల 27న మీరు తప్పకుండా చూడాలన్నారు.

జీవాలకు డి వార్మింగ్ టీకాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రస్తుత వాతావరణ మార్పులతో జీవాలలో వివిధ రకాల కాలాను గుణ వ్యాధులు ప్రబ లే అవకాశం ఉందని, జీవాల పెంపకం దారులు జీవాలకు డి వార్మింగ్ టీకాలు వేయించాలని బొమ్మనహాల్ పశు వైద్యాధికారి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని శ్రీధరగట్టలో జీవాలకు డి వార్మింగ్ టీకాలను ఉచితంగా పంపిణీ చేశారు. సిబ్బందితో తమ జీవాలకు టీకాలను వేయించుకోవాలని పెంపకం దారులకు సూచించారు. పశుగణన ను పక్కగా నిర్వహించేందుకు సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలన్నారు ఇందుకు సంబంధించిన గోడ పత్రాలు టీడీపీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈనెల 25 శుక్రవారం నుండి ఫిబ్రవరి 25వ తేదీ వరకు పశుగణన కొనసాగుతుందన్నారు. పశుసంపదతో పాటు జీవన వివరాలు సేకరిస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 195 మంది ఎంపిక

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: మాస్టర్ మైండ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యశిక్షణ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 195 మంది ఎంపికైనట్లుసీడీపీ జేడీఎం సూర్యనారాయణ, డి.ఎస్.డి ప్రతాప్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ డా.బసవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా, బిన్యూ, ముత్తూట్ ఫైనాన్స్, ఎస్బిఐ, కోజెంట్ ఈ సర్వీసెస్ నియామకాల్లో 349 మంది విద్యార్థులు హాజరయ్యారని. ప్రతిభవంతులైన అభ్యర్థులను కంపెనీలు నియామకం చేసుకున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి నైపుణ్యాలను పెంపొందించుకొని.. ఉజ్వల భవితకు పునాది వేసుకునేలా.. సన్నద్ధత కావాలని.. నియామకాలు రాని అభ్యర్థులు నిరాశ చెందవలసిన అవసరం లేదని.. తిరిగి సంపూర్ణ జ్ఞాన సంపదను పెంపొందించుకుంటే మరెన్నో విజయ శేఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపి సంవత్సర చైర్మన్ దీపక్ రెడ్డి, ప్రిన్సిపల్ సతీష్ నాయక్, నియామకాల అధికారి మహేష్, నారాయణస్వామి, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి -మలేరియా అధికారి

విశాలాంధ్ర-ఉరవకొండ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండ రామిరెడ్డి, కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనికేత్ తెలిపారు. డ్రైడే సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కౌకుంట్లలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ఆవకాశం ఉందని తెలిపారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామీ ణులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి జ్వర పరీక్షలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా రైతులను ఆదుకోవాలి.. వైసీపీ డిమాండ్

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం వైసీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారివర్షాలతో పంటలు నష్టం వాటిల్లింది. నష్ట పరిహారం కూటమి ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ముందుగా ప్రభుత్వం భీమా సోమ్ము పూర్తిగా చెల్లించి రైతు లకు పంటభీమా అందేలా చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేలు సొమ్ము రైతుల కందజేసి ఆదుకోవాలన్నారు. ఇప్పుడు ప్రభుత్వం భీమా చె ల్లించకపోగా రైతులనే భీమా సోమ్ము చెల్లించమనడం అది కాలయాపనతో వరదల నష్టాన్ని రైతుల నెత్తినవేయడం దారుణమన్నారు. విజయవాడలో వరదలు వస్తే యుద్ధప్రాతి పదికన పనిచేసిన ప్రభుత్వం అనంతపురంలో వరదలని పట్టించుకోకపోవడం.. జిల్లాపై చూపిస్తున్న వివక్ష అన్నారు. ఇప్పటికైనా వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదు కోవాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్ వరధరాజులు సోషియల్ మీడియా నాయకులు బ్రహ్మానంద రెడ్డి సుబ్బయ్య ఆచారి ఐటీ విభాగం నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు
విలేకరులు కావలెను
అనంతపురం అర్బన్, ఎస్కేయూ, గుంతకల్లు, బుక్కరాయ సముద్రం, గార్లదిన్నే, నార్పల, యల్లనూరు, పెద్ద వడుగూరు, పెద్ద పప్పూరు, వజ్రకరూర్, విడపనకల్లు, బ్రహ్మ సముద్రం, కందుర్తి, కంబదూరు, గుమ్మఘట్ట,
పైన పేర్కొన్న మండలాలకు విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు ఆసక్తి కలిగిన యువకులు కావలెను.
రామకృష్ణా
విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం జిల్లా
సెల్ నెం. 94414 22722

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, అక్టోబరు 2024

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి-సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా వర్షాలతో నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గణేష్ సర్కిల్‌లోని సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి అరకొర ఉన్న పంటలు కూడా పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. గోరంట్ల, ధర్మవరం, కనగాన పల్లి ప్రాంతాల్లో తీవ్రంగా పంట నష్టం జరిగిందని, పశువులు కూడా మరణించాయని గుర్తు చేశారు. నష్టాన్ని అధి కారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి, నష్ట పరిహారం అందించాలన్నారు.ఈ సమావేశం లో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుళ్లాయప్ప, బాల స్వామి, వెంకటరమణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో స్టాండ్ దగ్గర చెత్తకుండి తొలగించండి-కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక ఆటో స్టాండు వద్ద ఉంచిన చెత్తకుండిని తొలగించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకత్వంలో మునిసిపల్ కమిషనర్‌కి శుక్రవారం మెమోరాండం అందించారు. 20 ఏళ్లుగా కొత్త పేట స్కూలు దగ్గర ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకొని దాదాపు 150 కుటుంబాలు అక్కడ ఆటోలు నిలుపుకొని మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చి ప్రజలకు సేవలు అందించేటి వాళ్ళు అయితే అక్కడ మా ఆటోస్టాండ్‌కు అడ్డముగా మునిసిపాలిటీ వాళ్లు చెత్త కుండీని ఏర్పాటు చేయడం జరిగింది. చెత్తకుండీలోకి కటిక వారి వీధిలో గొర్రెలు వ్యర్థాలు గొర్రెలు కోసేవాళ్ళ వ్యర్థాలను తెచ్చి ఆ కుండలో పడవేయగా బయట ఉన్నటువంటి వ్యక్తులందరికీ కూడా విపరీతమైన దుర్వాసన వచ్చి ఆటోలకు ఎక్కడానికి వచ్చినటువంటి ప్యాసింజర్‌లో కూడా ఆటో దరిదాపులకు రాకుండా వెళ్లిపోయేటువంటి పరిస్థితి. మరి అక్కడ చెత్తకుండీ ఏర్పాటు చేసినప్పుడు నుంచి ఆటో కార్మికులకు రోజు వారి కూలీకూడా వెళ్లడం లేదు. ఎందుకంటే ఆటోలు దగ్గరకు వచ్చి ప్యాసింజర్లు ఎక్కలేక ఆ దుర్వాసన భరించలేక వెళ్లిపోతున్నారన్నారు. అందువలన మున్సిపాలిటీ వారు వెంటనే మా పరిస్థితి గమనించి ఆటో యూనియన్ దగ్గర పెట్టిన చెత్త బాక్స్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులకి మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీరాములు, ఏఐటీయుసి ఆటో యూనియన్ నాయకులు రమేష్ నాయక్, నాగభూషణ, ఆనంద్, కమలేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని టేకులోడు పంచాయతీ ఆరుమాకుల పల్లిలో పైసలిస్తే పనులు చూపిస్తా, అనే విశాలాంధ్ర కథనానికి ఏపీవో అప్పు స్వామినాయుడు స్పందించారు. శుక్రవారం గ్రామ పెద్దలు, ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. టెక్నికల్ అసిస్టెంట్ చేసిన తప్పులు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బకాయి ఉన్న కూలి డబ్బులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పశుగణనపై గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-లేపాక్షి : ఈనెల 25 నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు జరిగే పశుగణన కార్యక్రమంపై లేపాక్షిలోని ఏరియా పశుసంవర్థక కార్యాలయం నందు ఏడిహెచ్ మోహన్రావుతో పాటు పశువైద్య సిబ్బంది శుక్రవారం గోడపత్రికలు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఏడిహెచ్ మాట్లాడుతు ఈపశుగణన ప్రక్రియ పశుసంవర్థక రంగంపై ఆధార పడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిస్తుందన్నారు. పశుగణనలో భాగంగా అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆవులు, గేదేలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, వివిధ రకాల కోళ్ల జాతులతో సహా 11 రాకల పెంపుడు జంతువులపై జాతుల వారిగా సమాచారాన్ని సేకరించాలన్నారు. అంతేకాకుండా పశుగణన ప్రక్రియ పూర్తి అయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపులకు స్టిక్కర్ అతికించాలని సిబ్బందిని ఆదేశించారు.లేపాక్షి టీడీపీ కన్వీనర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ చోళ సముద్రంలో వైసీపీకన్వీనర్ నారాయణస్వామి పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చింతతోపు వేలం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని మల్లినమడుగు పంచాయతీ కేంద్రంలోని చింత తోపును శనివారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ తెలిపారు వేలంపాటలో పాల్గొనేవారు రూ.3 వేలు డిపాజిట్ చేసి వేలంపాట పాడవచ్చన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడు ఉచిత ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండల కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు లేపాక్షి మండల జనసేన నాయకుడు లోకేష్ తెలిపారు. శనివారం ఉదయం ఈ శిబిరం మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్‌కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే చికిత్స కోసం ఉన్నత ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడు మృతి

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి నారానాగే పల్లి గ్రామానికి చెందిన రంగారు బాలాజీ(28) తన ఇంటి లో గురువారం రాత్రి ఇంటి పైకప్పుకి ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుని తండ్రి ఉమా శంకర్ రావు, తల్లి శశికలాబాయి ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో శోకసముద్రంలో మునిగారు. గ్రామస్తులందరూ బాలాజీ మృతిని జీర్ణించుకోలేక కన్నీరు పెట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కదిరి: పోలీస్ అమర వీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు డీఎస్పీ శివ నారాయణ స్వామి పేర్కొన్నారు.శుక్రవారం అమరవీరుల దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన ఆరుగురు విజేతలకు నగదు బహుమతులు వరుసగా రూ.2,500, రూ.2,000, రూ.1,500, డీఎస్పీ శివ నారాయణ స్వామి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు సైబర్‌క్రైం, ర్యాగింగ్, మత్తు పదార్థల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ సీఐ డివి.నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్జాన్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నదిలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఇరగంపల్లి గ్రామ సమీపంలోని వంగ పేరు నదిలో మహిళ పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంకాలం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాల మేరకు. వంగ పేరునదిలో అంకె ఈరమ్మ (62) బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడింది. దీంతో ఆమె మృతి చెందింది. గ్రామస్తులకు విషయం తెలియజేయడంతో ఆమెను బయటకు తీశారు అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. ఈమెకు ఒక కుమారుడు నలుగురు కూతుర్లు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ ఇందిరా తెలిపారు.

సచివాలయాల్లో సిబ్బంది కొరత



విశాలాంధ్ర-అమరాపురం: మండలంలోని అన్ని పంచాయతీ సచివాలయాల్లో సిబ్బంది కొరత పీడిస్తోంది. ఈ తరుణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వసేవల్లో భాగంగా స చివాలయ సేవలు కూడా ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువకులకు, ఎంతో అవసరమైన విధులుగా ఉన్నా సచివాలయ సిబ్బంది అందుకు భిన్నంగా అధికారులు తక్కువగా ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం సచివాలయ అధికారుల బదిలీలపై వెళ్లగా వారి స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే అమరాపురం మండలానికి సిబ్బంది రావడానికి వెనుకా ముందు ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కారణం ఏమనగా కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఈ మండలం ఉండడంతోపాటు భాష సమస్య కూడా తలెత్తుతుందని అధికారుల ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని సచివాలయాల్లో ఇద్దరు ముగ్గురు తప్ప అధికారులు కనబడరు. ప్రజలకు అత్యవసర సేవలు అందించడానికి డిడివో లు మాత్రం ప్రతి సచివాలయంలో ఉన్నారు. వీరితోపాటు ఒకరి ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి అమరాపురం మండలానికి సచివాలయ సిబ్బందిని నియమించి మండల ప్రజలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జర్నలిస్టులు సమాజ రక్షకులు..

విశాలాంధ్ర-లేపాక్షి: పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి జనసేన మండల సీనియర్ నాయకుడు బిసల మానంపల్లి లోకేష్ రూ.50,116 ల విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణ సమయంలోను తమ వంతు సహాయ సహకారాలతో పాటు పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని లోకేష్ తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయ సభ్యులు లోకేష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

అపార్ ఐడిని విద్యార్థులకు రిజిస్టర్ తప్పనిసరి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: అపార్ ఐడిని విద్యార్థులు తప్పక రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో చదువుతున్న విద్యార్థులు 1 నుంచి 12 వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించాలి. మొదటి దశ విద్యార్థి యొక్క వివరాలు అడ్మినిస్ట్రేషన్, రిజిస్టర్, ఆధార్ నెంబర్ ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఆధార్ కార్డులో తప్పుగా ఉన్నట్లయితే గ్రామ సచివాలయం నందు ఆ వివరాలు ఆధార్ కార్డులో సరిచూసుకోవాలని తెలియజేశారు. తల్లిదండ్రుల దగ్గర నుంచి సమ్మతి పత్రములు తీసుకొని విద్యార్థి వివరములను పోర్టల్ నందు అప్లోడ్ చేయవలెను ఈ ప్రక్రియ అంత నవంబర్ 30 తేదీ లోపల పూర్తిచేయాలని పై ప్రకటనలో తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని మరవకొత్తపల్లిలో వైద్య అధికారుల ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ హెల్త్ క్లినిక్ నందు ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికున్ గన్యా, ఫైలేరియా వంటి వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ముఖ్యముగా ప్రజలు విషజ్వరాలకు బలి కాకుండా గృహ పరిసరాల్లో మురుగునీరు నిల్వలు, నీటిని నిల్వ చేసే పాత్రలు శుభ్రపరిచి వాటిపై మూతలు ఉంచాలని, దోమల నియంత్రణ మందులు,దోమతెరల వినియోగం, దోమకాటు బారిన పడకుండా పొడుగు దుస్తులను ధరించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒక రోజుకు మించి తీవ్ర జ్వరంతో బాధపడుతుంటే డాక్టర్ను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది తెలియజేయడం జరిగింది. మలేరియా,డెంగ్యూ లక్షణాలు ఉన్నట్ల అనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా రాపిడ్ టెస్టులు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్‌పి నరేష్ , ఆశా కార్యకర్త ప్రమీలమ్మ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుకొండలో శుక్రవారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ పాల్గొని చెట్లని పెంచడం వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిదీ అని తెలియజేస్తూ వాలంటీర్లచే పిచ్చి మొక్కలను తొలగించి, చెట్లకు పాదులు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు హఫీజ్, శంకర్ నాయక్, శ్రీలేఖ,అధ్యాపకులు మూర్తి, రామచంద్రయ్య, రామారావు, రాజగోపాల్, రవి, శ్రీకళ, సుశీలు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వంలో కొత్త సభ్యులను చేర్పిద్దాం

విశాలాంధ్ర-హిందూపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శనివారం నుండి హిందూపురం పార్లమెంటు పరిధితో పాటు అన్ని నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప తెలిపారు. వాట్సాప్‌లో 90534 19999 (లేదా) 91341 00009 నంబర్ ద్వారా (లేదా) టెలిగ్రామ్‌లో మై టీడీపీ బాట్ ద్వారా సభ్యత్వ నమోదు చేయవచ్చని ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా ప్రజలు నిషేధించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, అప్పుడే పర్యావరణం దెబ్బతినదు అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా వారు పట్టణంలో ఆకస్మికంగా వివిధ వాణిజ్య సముదాయంలోని దుకాణాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్, అంజుమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్ కొత్తపేటలలో ప్లాస్టిక్ మీద రైడింగ్ చేశారు. ఈ రైడింగ్ లో 136 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని, రూ.21,500 జరిమానా విధించినట్లు కమిషనర్ తెలిపారు.నిత్యం ప్లాస్టిక్ పై దాడులు ఉంటాయని చిన్న, పెద్ద వ్యాపారస్తులు అందరూ కూడా పూర్తిగా ప్లాస్టిక్ ను విక్రయించరాదని, అలా విక్రయిస్తే కేసులు కూడా కడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పశుఘణన సేకరణ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: 21వ అఖిలభారత పశుగణన సేకరణ కార్యక్రమ గోడపత్రికను ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉపసంచాలకులు, ధర్మవరం సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగింది. ఈ పశు గణ సేకరణ కార్యక్రమం శుక్రవారం నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.ఐదేళ్లకు ఒకసారి పశుగణన కార్యక్రమం ను ఇంటి వద్దకే వెళ్లి 16 రకాల పశువుల సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఈ పశు గణన సేకరణను తమ పశువుల వివరాలు తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జాతులు వాటి రకాలు, వయసు నిర్ధారణ, పాడి ఇచ్చినవి, గర్భం దాల్చినటువంటి రకాలు తెలిపి నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డా.చంద్రశేఖర్, డా.వీరభద్రయ్య, డా. శేఖర్, పశుసంవర్థక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కళాకారుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: కళాకారుల దినోత్సవం అనేది ప్రతి ఒక్క కళాకారులు వేడుకగా సంతోషంగా జరుపుకుంటారని మానస నృత్య కళా కేంద్రం (కూచిపూడినాట్యగురువు) ఆర్. మానస తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని పలు విషయాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాకారులు కళని కేవలం ఒక ఇంటికి మాత్రమే పరిమితం చేయకుండా, ప్రపంచం మొత్తానికి తెలిసేలా తమకళలను ప్రదర్శిస్తారని తెలిపారు. నృత్యం అనే కళ ద్వారా సమాజానికి మన ఇతిహాసాల గురించి వాటి గొప్పతనం గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు.ఎంతో గొప్ప చిత్రకళాకారుడు అయిన గౌ.పికాసో పుట్టిన రోజు కూడా మనం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజల వద్ద మెప్పు పొందే వారే నిజమైన కళాకారులని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువును బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్య తెలిపారు. కళాకారులు అందరికీ కూడా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలు

విశాలాంధ్ర-హిందూపురం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాల, బాలికల ఫుట్బాల్ క్రీడా పోటీలు శుక్రవారం ఎంజీఎం పాఠశాల క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైనాయి. వివిధ జిల్లాల నుండి 520 మంది ఫుట్బాల్ క్రీడాకారులకు సంబంధించి భోజన వసతి, మెడికల్, గ్రౌండ్స్ ప్రిపరేషన్ అన్నింటిని ఎమ్మెల్యే సొంత ఖర్చులతో చేయిస్తున్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించమని ఆదేశాలిచ్చారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి, ముందుగా జాతీయ క్రీడా పతాకాన్ని, తర్వాత ఎస్జీఎఫ్ క్రీడా పథకాన్ని అతిథులు ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులు చేసిన మార్చ్ ఫస్ట్ అందర్నీ ఆకట్టుకుంది. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు 3 రోజుల పాటు కొనసాతాయి. అన్ని జిల్లాల నుండి ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆర్గనైజర్స్ తెలియజేశారు. శాంతికి చిహ్నమైన శాంతికపోతాలను కూడా ఎగరవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, కౌన్సిలర్ డిఈ. రమేష్, హిందూపురం ఫుట్బాల్ సంఘ అధ్యక్షులు జేవి అనిల్, ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం, ఎంఈఓ గంగప్ప, ఎస్జీఎఫ్ సెక్రెటరీ మొరార్జీ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకనాథ్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏపీ రాష్ట్ర ఫుట్బాల్ సంఘము ఉపాధ్యక్షులు వేణుగోపాల్, టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేష్ కుమార్,రామకృష్ణ తోపాటు వివిధ పాఠశాలల వ్యాయామఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

రెండు మోటార్ బైకులు..సెల్ ఫోన్లు సహా కత్తి స్వాధీనం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇన్చార్జి డిఎస్పి మహేష్ తెలిపిన ప్రకారము ఈనెల 22వ తేదీన రోద్దం మండలం సానిపల్లి వద్ద ఈత వనంలో గుర్తుతెలియని వ్యక్తి గొంతు కోసి డొక్కులపరిచి హత్య చేసి గుర్తుపట్టకుండా ఉండుటకు శవం లో నిప్పి పెట్టి పోయిన విషయంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు చేదించి నిందితులను అరెస్టు చేశారు వారి యొక్క వివరాలను తెలియజేస్తూ మృతుడు పురుగు రమేష్ లేట్ తిప్పన్న అతని తల్లి వెంకటలక్ష్మి అమ్మ పక్క శ్యామలమ్మ వారిచే గుర్తుతెలియని శవాన్ని ఆధారాలతో గుర్తించడం జరిగినదని సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ ద్వారా కేసును చేదించామని కురువ రమేష్ పెళ్లి ఇద్దరు కొడుకులు సంతానం కలిగి ఉండి రమేష్ పెయింటింగ్ పనులకు పోతూ త్రాగుడుకు బానిసై తరచు భార్యతో గొడవ పెట్టుకుంటూ ఉంటే ఆమె భర్తను వదిలిపెట్టి శ్రీరంగరాజుపల్లి వెళ్లిపోయి అక్కడే కాపురం అంటూ తోముకుంట వద్ద గార్మెంట్స్ నందు పనిచేస్తూ కేతేపల్లికి గ్రామానికి చెందిన చాకలి రాజుతో వివాహేత్ర సంబంధం పెట్టుకుని తరచూ తనతో గొడవ పడుతున్న భర్తను అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో చాకలి రాజు అతని మేనమామ చాకలి శుభ్రత కలిసి హత్య చేయడానికి కుట్రపన్నారని ముందుగా వేసుకున్న పథకం ప్రకారము 19వ తేదీన మధ్యాహ్నం రమేష్ ను సుబ్బరాయప తన మోటార్ బైక్లు ఎల్బీసీ నగర్ దగ్గర కల్లు త్రాగడానికి పిలుచుకొని వచ్చి చాకలి రాజుతో కలిసి రమేష్ కు కల్లు త్రాగిస్తూ తమ వద్ద ఉన్న కత్తితో డొక్కలో పడిచి గొంతు కోసి హత్య చేసి గుర్తుపట్టకుండా ఉండుటకు తమ మోటార్ బైక్ లోనే పెట్రోల్ తీసి మృతి పైన పోసి నిప్పు పెట్టి పోయినట్లు దర్యాప్తులో తేలిందని ఈ కేసును చేదించడం జరిగిందని హిందూపురం డి.ఎస్.పి.మహేష్ తెలిపారు, ఇందులో నిందితులైన శ్రీరంగరాజు పల్లి గ్రామానికి చెందిన చాకలి రాజు శ్రీరంగరాజు పల్లి కు చెందిన చాకలి సుబ్బరాయుడు మృతనే భార్యను అరెస్టు చేశామని వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు ఒక కత్తి రెండు మోటార్ బైకులు స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో పెనుకొండ సిఐ రాఘవన్ ,ఎస్సైలు నరేంద్ర, రంగడు, ఏ ఎస్ ఐ మురళి ,హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ ,నాగరాజు ,మహిళా కానిస్టేబుల్ రేణుకాదేవి ,కానిస్టేబుల్ దస్తగిరి, జనార్ధన్, ధనుంజయ, లక్ష్మి కుమార్, గాయత్రి, తదితరులు పాల్గొని కేసును ఛేదించిన వారిని ఎస్పి రత్న ,వీరందరిని అభినందించినట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాల గడువు పెంపు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి.ఎ, బీకాం, బిఎస్సిల్లో స్పాట్ అడ్మిషన్ పొందడానికి ఈ నెల 26 వరకు గడువు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు గడువు పెంచినందుకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంతకు మునుపు రిజిస్ట్రేషన్ చేయించుకోని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకొని అనివార్య కారణాల రిత్యా కళాశాలలో చేరకుండా ఉన్న విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈస్పాట్ అడ్మిషన్లలో చేరిన వారికి ప్రభుత్వం నుంచి లభించే ఎలాంటి స్కాలర్ షిప్పులు లభించవని తెలిపారు. బిఎ పొలిటికల్ సైన్స్, బీ బీకాం కంప్యూటర్స్, బీ బిఎస్సీ కంప్యూటర్స్‌లో చేరుటకు స్పాట్ అడ్మిషన్ లో సదుపాయం ఉందని ఆసక్తి కలిగి కళాశాలలో చేరదలచిన విద్యార్థులు ఈనెల 26 లోపు తమ ఒరిజినల్ సర్టి ఫికెట్లతో కళాశాలకు హాజరయి, తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చుదిద్దుకోగలరని తెలిపారు.

రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు 360 మందికి ఆసుపత్రిలోని వైద్యులు నర్సుల చేతులు మీదుగా భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు ఆవుల కిష్టప్ప జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసులు నిర్వహించడం జరిగిందని, ఇందుకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరం జట్ల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక కావడం జరిగిందని ధర్మాబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈ నెల అక్టోబర్ 26 తేదీ నుండి 28 వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లా మార్టూరు పట్టణంలో జరిగే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(హెచ్జిఎఫ్)రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో లో పాల్గొనే అండర్ 17 విభాగంలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన జి.కిరణ్మయి, బి.నీఖ్యశ్రీ , ఎం.యశస్విని, ముగ్గురు బాలికలు, అలాగే బాలుర విభాగంలో ఆర్.లక్ష్మీ నరసింహ, ఎం. కార్తీక్ నాయక్ ఏకంగా ధర్మవరం పట్టణానికి చెందిన ఐదు మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి, ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి .నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు . రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు... ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం రోజున బయలుదేరి పశ్చిమ గోదావరి జిల్లా మార్టూరు కు చేరుకుంటారని తెలిపారు.

తోపుదుర్తి భూ మాఫియా నడిచింది-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : గత ఐదేళ్లలో చెన్నేకొత్తపల్లి మండలంలో తోపుదుర్తి భూ మాఫియా రాజ్యమేలిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా చెన్నే కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో మహేష్, మండల అధికారులతో కలసి ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎక్కడ చూసినా ఒకరి భూమి మరొకరిపై ఆన్‌లైన్‌లో మారిపోయిందని.. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సర్వేలో తప్పుల గురించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు. ప్రతిఒక్కరితో ఓపికగా సమస్యలు విని.. వాటిలో ఏమైనా తక్షణమే పరిష్కరించే వీలుందేమో చూడాలని అధికారులకు సూచించారు. లేదంటే నిర్ణీత గడువులోగా వారి వినతులపై స్పందన ఉండాలన్నారు. రైతుల బాధలు వింటుంటే.. గత ప్రభుత్వంలో వ్యవస్థ ఎంత దారుణంగా పని చేసిందో అర్థమవుతోందన్నారు. రైతులు తమభూమి రికార్డులు మార్చేశారని.. అధికారులు చుట్టూ తిరిగితే పట్టించుకోరని.. పోలీసుల వద్దకు వెళ్తే తమకు సంబంధం లేదని ఇలా వేధింపులకు గురి చేశారన్నారు. ప్రకాష్‌రెడ్డి అతని సోదరులు భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. డాబానే రెవెన్యూ కార్యాలయంగా, పంచాయతీలకు అడ్డాగా మార్చేశారన్నారు. భూములు ఇష్టానుసారం ఆన్‌లైన్‌లో పేర్లు మారిపోవడానికి చెన్నేకొతపల్లి-2 వీఆర్‌ఓ లోకేష్ కారణమని, అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. పైగా ఆయనకు ఈప్రాంతంలో పోస్టింగ్ ఎలా ఇస్తారన్నారు. బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

చేనేత వ్యాపారస్తులు నిలువు దోపిడికి గురవుతున్నారు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టుచీరలకు ప్రసిద్ధని, ధర్మవరం లో వ్యాపారస్తుల చీరలు ఇతర రాష్ట్రాల వారుకొని డబ్బులివ్వకుండా అ న్యాయంగా నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘ అధ్యక్షులు రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ దొంగతనం జరిగినప్పుడు దొంగకు చట్టపరంగా అన్ని రకాలుగా శిక్షలు వేస్తారని..మరి ఏళ్ల తరబడి నమ్మకంతో తాము ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులకు చీరలు ఇస్తున్నామని, ఆ చీరలు కొనుగోలు చేసిన వారు నేడు డబ్బులు ఇవ్వకుండా, భయాందోళనకు గురి చేయడం జరుగుతుందన్నారు. దీంతో చేనేత వ్యాపారస్తులు యొక్క జీవన విధానం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పాలక ప్రభుత్వాలు చేనేత కార్మికులు, వ్యాపారస్తులు, వీవర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం. ఇక్కడి వ్యాపారస్తులు వందల కోట్లు ఇతర రాష్ట్రాల నుంచి రావాల్సి ఉందని గుర్తు చేశారు. మా అసోసియేషన్ ద్వారా కొద్ది మందికి మాత్రమే ఇప్పించగా, మరికొంతమంది స్పందిన లేదని, రాజకీయ అండ దండలతో డబ్బులుఎగనామం పెట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని వ్యాపారస్తుల సంఘాల ఐక్యమై చట్టపరంగా పోరాడుతామని తెలిపారు.గతంలో న్యాయమైన వ్యాపారం చేసేవారని, నేడు అది మాకు శాపంగా మారిందని, చీరలు కొనుగోలు చేసిన వారికి చట్టపరంగా ఎలాంటి శిక్షలు లేకపోవడంతోనే జీవన పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. కార్యదర్శి హేమంత్ కుమార్, ఉపాధ్యక్షులు నీలూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 26, అక్టోబర్ 2024

పశుగణన సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 21 వ అఖిలభారత పశు గణనకు సంబంధించిన గోడ పత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశమంతా 21వ అఖిలభారత పశుగణన, ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 6.20 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. పట్టణ ప్రాంతాలలో 3వేల ఇండ్లకు, గ్రామీణ ప్రాంతాలలో 2వేల ఇండ్లకు ఒక ఇనుమేరేటర్ను నియమించడం జరిగిందని, జిల్లాలోని 31 మండలాలలో 493 పల్లెలలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశుగణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిడి రమేష్ రెడ్డి, ఏడీలు శ్రీలక్ష్మి రాధిక, వి.ఎల్. ఓ రంగారెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రబీ సీజన్ వరి, వేరుశెనగ, టమాటా పంటలకుసంబంధించి రబీ, 2024 -25 సంవత్సరానికి రైతులు పంట బీమా చేయించుకోవాలని, వరికి డిసెంబర్ నెల ఆఖరిలోపు, వేరుశెనగ, టొమాటోకు డిసెంబరు 15 లోపు నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ అనుబంధ శాఖల, భీమాకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించి పంటల భీమా పథకం పై పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ నుంచి 2019 ముందు నాటి పంటల బీమా విధానమే అమలు లో ఉందని ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా (పి ఎమ్ ఎఫ్ బి వై) మరియు సవరించిన వాతావరణ ఆధారిత భీమా పథకాలపై రైతుల అవగాహనకల్పించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పంటలవారీగా నిర్ణయించిన ప్రీమియాన్ని రైతులే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మీ సేవ కేంద్రం లేదా సచివాలయులకు వచ్చి రైతులు ప్రీమియాన్ని చెల్లించవచ్చునన్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వరి పంటకు డిసెంబర్ 31వ తేదీలోగా జొన్న, శనగ, మొక్కజొన్న, మిరప పంటలకు మాత్రం డిసెంబర్ 15వ తేదీ లోపు ప్రభుత్వం నిర్ణయించిన బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పంట రుణాలు తీసుకునే సమయంలో ప్రీమియం డబ్బును బ్యాంకులోమినహాయించుకునేలా రైతులు అంగీకారం తెలుపవచ్చునని రుణాలు తీసుకోని వాళ్ళు విడిగా కూడా డబ్బును చెల్లించవచ్చునని కలెక్టర్ తెలిపారు. వరికి ఎకరాకు రూ.630, వేరుశెనగకు రూ.480 మరియు టొమాటో పంటకు ఎకరాకు రూ .1600 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.ముఖ్యంగా జిల్లాలో ఇటీవల కురిసిన పంట మరియు ఇతర నష్టాల అంచనాల జాబితాలను రెండు రోజులలో రూపొందించి, సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్) కొరకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో మరియు సచివాలయాలలో వుంచి, తనకు సమర్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.వి. సుబ్బారావు, సిపిఓ విజయకుమార్, ఎల్ డి యం రమణ కుమార్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు దాసు, పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల అండతో వీఆర్ఏ మోసాలు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని శివపురం గ్రామం చక్రాయపేట గ్రామ పొలం సర్వేనెంబర్ 531 లో రెండు ఎకరాల 17 సెంట్లు భూమి కలదు, ఈ భూమి శివపురం గ్రామానికి చెందిన తలారి తిరుపాలు కు సంబంధించిన భూమి, అయితే ఈ భూమిని శివపురం గ్రామానికి చెందిన 17 మంది వారికి కావాల్సినంత ఒక్కొక్కరు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, సెంట్లుభూమిని కొనుక్కొని అగ్రిమెంట్ చేయించుకుని ప్రభుత్వ పక్కా గృహాలు కూడా నిర్మించుకున్నారు. ఇలాంటి భూమిని రెవెన్యూ అధికారుల అండదండలతో బండమీద పల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ ఓబుల పతి అదును చూసి భార్య మన్నేపాకుల లక్ష్మి పేరు మీద సర్వేనెంబర్ 531 ఒకటో లెటర్ లో రెండు ఎకరాల 17 సెంట్లు అందులో స్మశానం వదలకుండాపట్టా పాసుబుక్కులు చేయించు కొని బ్యాంకులో రుణం పొంది అర్హులైన లబ్ధిదారులను మోసం చేసిన ఘనుడు వీఆర్ఏ ఓబుల్ పతి మమ్మల్నితీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, శివపురం దళితులు శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత రెండు సంవత్సరముల నుండి ఈ విషయమైస్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన నూ మాకు ఇంతవరకు న్యాయం జరగలేదని, దళితులు వాపోతున్నారు. మా ఇళ్లను స్థలాలను అక్రమంగా పట్టా చేయించుకున్న వీఆర్ఏ ఓబులపతి మీరేం చేసుకుంటారో చేసుకోపో అని మా మీదికి వస్తున్నాడనిఇప్పటికైనా అధికారులు వీఆర్ఏ ఓబులపతిని సస్పెండ్ చేసితగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లబ్ధి దారులు నారాయణస్వామి, సన్నాగప్ప చంద్ర, చిన్న ఎర్రప్ప, శివయ్య, నగేష్, రామంజి, బాల నాగన్న పాల్గొన్నారు.

స్వతంత్ర సమర యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని ఉన్న నాలుగు కూడళ్లలో మధ్యలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని లోక కళ్యాణ ప్రజా సాక్షి సమితి అధ్యక్షుడు సుబ్బారాయుడు, పలారం ఉమేష్లు పేర్కొన్నారు. శుక్రవారం లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి ఆధ్వర్యంలో మురళి ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ లక్ష్మి విద్యానికేతన్ శ్రీ బాలాజీ ప్రైమరీ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మండలంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ, బాలగంగాధర్ నాథ్ తిలక్,ఝాన్సీ రాణి లక్ష్మీ బాయి, చంద్రశేఖర్ ఆజాద్,ఇతర ప్రముఖుల విగ్రహాలను వాళ్ల పేర్లతో సహా ప్రభుత్వమే స్వయాన ప్రతిష్టించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్ తహల్దార్ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

నేటి నుండి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-యాడికి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు యాడికి మండల వ్యాప్తంగా చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదుకు రూ.100 సాధారణ రుసుము, రూ5000 శాశ్వత సభ్యత్వ రుసుము ఉందన్నారు. సభ్యత్వము తీసుకున్న వారికి రూ. 5లక్షల బీమా సదుపాయం ఉంటుందన్నారు. అదేవిధంగా సభ్యుడి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం కూడా పార్టీ సాయం అందిస్తుందన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ సభ్యత్వానికి అర్హులన్నారు. పార్టీ సభ్యత్వం యాడికి మండలంలో అత్యధికంగా చేయించడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీలను శుక్రవారం దేవదాయ శాఖ అధికారి వన్నూరు స్వామి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ 4 నెలల 24 రోజులలో స్వామివారికి హుండీలు ద్వారా రూ, 29,70,873 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశ గడువు పొడగింపు

విశాలాంధ్ర-అనంతపురం: కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంగళగిరి వారి ఉత్తర్వులుమేరకు ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ ట్రైనింగ్ స్కూల్ అనంతపురం నందు ఏఎన్ఎం కోర్సులో ప్రవేశం కొరకు అప్లికేషన్లను సమర్పించు టకు గడువు ఈనెల 31 వరకు పొడిగించడం జరిగిందని అలాగే ఈ కోర్సులో చేరుటకు వయసుతో నిమిత్తం లేకుండా చేరవచ్చునని, ఆసక్తి గల అభ్యర్థులు వినియోగించుకోగలరని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రకటనలో కోరారు.

పశు గణన ప్రారంభం

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామ పంచాయతీలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించామని పశువైద్యాధికారిని డాక్టర్ ఉష తెలిపారు. సర్పంచ్ త్రిలోక్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళీమోహన్, షేక్షావలి, నాయుడు పాల్గొన్నారు.

ఉగ్రరూపం దాల్చిన వేదవతి హగరి

విశాలాంధ్ర-కణేకల్లు: శుక్రవారం కనేకల్ మాల్యం మధ్యలో ఉన్న వేదావతి హగరి ఉగ్ర రూపం దాల్చినది. నది మీదుగా ఎవరు వెళ్లరాదని వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తున్నదని ప్రమాదం జరగవచ్చని మైకు ద్వారా తెలుపుతున్నారు. ఇంకా ప్రజలు వాహనాలు ఉరుకొండకు కనేకల్ కు రాను పోవుటకు కనేకల్ చెరువు కట్ట మీదుగా వెళ్ళవచ్చునని తెలిపారు. కనేకల్ మాల్యం మధ్యలో ఉన్న వేదవతి హగరి నది మీద ఉన్న మట్టి రోడ్డు అంతా వరద నీరు ఉధృతికి కొట్టుకొని పోయినది. ఇదివరకు కురిసిన భారీ వర్షాల కారణంగా భైరవాన తిప్ప డ్యామ్ లోకి కూడా వరద నీరు ఎక్కువగా వచ్చి చేరుతుండటంతో ఈ డ్యాం గేట్లు ఎత్తి వేయడంతో ఈ వరద ఉగ్రరూపం దాల్చి ఉధృతికి నీటి దాటికి మట్టి రోడ్ అంతా కొట్టు కొని పోయినది. పై నుండి భారీగా నీరు ఉధృతంగా చేరడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలు ఎవరు అటువైపు వెళ్ళరాదని వేరే దారిలో కనేకల్ హెచ్ ఎల్ సి చెరువు గట్టుమీద నుండి మీదుగా వెళ్లవచ్చునని ప్రజలు వాహనాలు కూడా అందరూ ఆధారి నుండి వెళ్ళవచ్చునని తెలిపారు. ప్రజలకు ఎవరికి ఎటువంటి అపాయము జరగకుండా ఉండేందుకు తహశీల్దార్ డిపార్ట్మెంట్ వారు హగరి దగ్గర ఫ్లెక్సీ బ్యానర్ను ఏర్పాటు చేశారు. శుక్రవారం రోజున ఇంకా వేదవతి నీరు ఉగ్ర రూపం దాల్చడంతో ఈ నీరు తగ్గే వరకు ప్రజలు అటువైపు రాకుండా ఉండేందుకు ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడనే ఉండి ప్రజలను అటువైపు వెళ్ళకుండా ఎవరికి ఎటువంటి అపాయం జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకుంటున్నారు.

సభ్యత్వ నమోదును కీలకంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: నేటి నుంచి టీడీపీ ప్రారంభించనున్న సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతతో కీలకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు దిశానిర్దేశ్యం చేశారు. చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదుపై నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీ జనం నుంచి వచ్చిన పార్టీ అని.. మన బలం ఏంటన్నది ఈ సార్వత్రిక ఎన్నికల్లోనే అర్థమైందన్నారు. ప్రతి మండలంలో, ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులతో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందని వివరించారు.

రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు 360 మందికి ఆసుపత్రిలోని వైద్యులు నర్సుల చేతులు మీదుగా భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు ఆవుల కిష్టప్ప జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసులు నిర్వహించడం జరిగిందని, ఇందుకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా త్రిశూల్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ తలుపుల మండలానికి బదలిపై వెళ్లగా, ఆయన స్థానంలో మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా త్రిశూల్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి నుండి గుడిబండకు రావడం జరిగిందని, మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

క్రికెట్ అసోసియేషన్ విజేత ఎ-లెవెల్స్ టీం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో సుమారు 15 రోజులుగా సోమందేపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ శుక్రవారం చివర మ్యాచ్ నిర్వహించగా ఇందులో థాల టీం వర్సెస్ ఎలివేన్స్ టీం తలపడగా విజేతగా ఎలివేన్స్ టీం నిలిచింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర, తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసిహరి, టిడిపిటౌన్ అధ్యక్షులు వడ్డే సూరి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు ఎలాంటి ఘటనలు జరగకుండా, పక్షపాత ధోరణికి తావులేకుండా నిర్వహించిన జనసేన మండల కన్వీనర్ జేబీవులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు, రుక్సానా జ్యువెలర్స్ యజమాని షా షా, మద్దిలేటి మనోజ్ ఆనంద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో పర్యటించిన ఉద్యాన అధికారి

విశాలాంధ్ర-బెలుగుప్ప: బెలుగుప్ప మండలం లోని గంగవరం గ్రామం లో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో పర్యటించారు. అలాగే ఉద్యాన శాఖ అమలు చేసే 2024-25 ఆర్థిక సంవత్సరం, ఎం ఐ డి హెచ్- కొత్త పండ్లతోటల విస్తరణం కింద దానిమ్మ, అరటి, బొప్పాయి- విడిపూల సాగు హైబ్రిడ్ బంతిపూలు, హైబ్రిడ్ చామంతి, లిల్లీ, కనకాంబరం ఆర్కెవివైలో హైబ్రిడ్ వెజిటబుల్ సీడ్ కింద -ఉల్లి, బెండ, వంగ ఇతర హైబ్రిడ్ కూరగాయల సాగు చేసిన వాళ్ళు ఎవరైతే ఉంటారో వారికి 1హెక్టార్‌కి రూ.3వేలు, ప్యాక్ హౌసు ఫారం పాండు, కమ్యూనిటీ ఫారం పాండ్లు 40 నుంచి 50శాతం రాయితీ అందించడం జరుగుతుంది. తైవాన్ స్ప్రెయర్లు అందిస్తున్నారని ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని కావాల్సిన రైతులు గ్రామస్థాయిలో ఉన్న ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందరూ కలిసి అభివృద్ధి చేద్దామని హెచ్డిఎస్సి చైర్మన్ లక్ష్మీదేవి, ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, తహసిల్దార్ ఈశ్వరశెట్టిలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. తరుణ్‌సాయి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో బిల్డింగులో లీకేజ్ కావడం పుచ్చులూడిపోవడం విద్యుత్ సమస్యతో ఏం కంప్యూటర్ సిస్టం పని చేయకపోవడం, డ్రైనేజ్ లేకపోవడం వల్ల వర్షం నీటితో కాంపౌండ్ అంత నిండిపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సమావేశం ఏర్పాటుకు సరైన భవనం లేకపోవడంతో నూతనంగా మీటింగ్ హాల్ నిర్మించాలని, ప్రాథమిక ఆరోగ్య సమస్యలపై ప్రతిపాదనలు తయారుచేసి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం కృషి చేస్తామని వారు తెలిపారు.

మహర్షి వాల్మీకి జయంతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామం నందు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గంగా పూజ,వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం తోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలనునిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి బి.టి. అనిల్ కుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు పంచాయతీ టిడిపి కన్వీనర్ హనుమంతరాయ, పాఠశాల కమిటీ చైర్మన్ రాజప్ప, బస్ ఏజెంట్ గుండప్ప, హనుమంతరాయప్ప, మను కుమార్, తదితరులుపాల్గొన్నారు. గుండప్ప అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంని ర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి కుల బాంధవులు మరియు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొనాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని, జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలన్నారు. పట్టణంలోని పాఠశాలలలో హెల్మెట్ ధరించడం ప్రాముఖ్యతను, ట్రిపుల్ రైడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, సంబంధిత సమస్యలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ నందు ఒక సంవత్సరకాలంలో 13 ప్రమాదాలు జరిగాయన్నారు. అందులో 15 మంది మరణించారని, మనం గుర్తించిన బ్లాక్ స్పాట్ నందు మరల ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే వీటిపై ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగంలో వారు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మిట్స్ ప్రిన్సిపాల్‌కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.సి యువ రాజుకు రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2024 అవార్డును శుక్రవారం కర్నూల్ లోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ ఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శనరావు, మాజీ వీసీ రంగ జనార్ధన్ అందజేశారు. బిటెక్ ఈఈఈ చదివిన కాగితి భార్గవి కు బెస్ట్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థి-2023 అవార్డు, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ చదివిన కార్తీక్ కోవి కు బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్-2023 రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. ఈ సంవత్సరానికి 3 అవార్డులను దక్కిన్చుకోవడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు, విద్యార్థులు అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కాగితి భార్గవి, కార్తీక్ కోవిలను అభినందించారు.

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అవగాహన..

విశాలాంధ్ర-అనంతపురం: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ పిలుపునిచ్చారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పాల్పడే సైబర్ నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఎంతైనా ఉందన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు " సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచి సమాజం నిర్మించడంలో విద్యార్థుల, యువత పాత్ర కీలకమైందన్నారు. చెడును దూరం చేసుకుని మంచికి బాటలు వేయాలన్నారు. డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఆనంద్, లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్, జాఫర్, రమేష్ నాయక్ మరియు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు భరోసా... విజిబుల్ పోలీసింగ్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో ప్రతీరోజు సాయంత్రం వేళల్లో పోలీసులు చేస్తున్న విజిబుల్ పోలీసింగ్ వల్ల ప్రజల భద్రతకు భరోసా కల్గుతోంది. ప్రతీ రోజూ చేపట్టే ఫుట్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలతో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతి భద్రతల పరిరక్షణ సుగమమవుతోంది. జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధుల్లోను గడచిన 24 గంటలలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం నాశనం కావడం, ప్రాణాలు పోవడం, తదితర అనార్థాలను ప్రజలలో అవగాహన చేయడం కోసం జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఆయా పోలీసులు113 కార్యక్రమాలు చేపట్టారు. మట్కా, పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఉరవకొండ యుపిఎస్, యల్లనూరు పోలీసులు వేర్వేరుగా దాడులు నిర్వ హించి మట్కాకు సంబంధించి 02 కేసులు నమోదు చేసి ఇద్ద రిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 33,900 నగదు సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 156 ఏటిఎం కేంద్రాలను చెక్ చేశారు.

బఫర్ నిల్వలపై డీలర్లు వినతి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన చౌక ధాన్యపు డిపో డీలర్ల వద్ద నిల్వ ఉన్న నిత్యవసర సరుకులు (బఫర్) నిల్వలపై పూర్తి విచారణ చేపట్టి శాఖాపమైన చర్యలు తీసుకోవాలని డీలర్లు శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, సిఎస్డిటి విజయ నిర్మల కు ఫిర్యాదు చేశారు. డీలర్లు పిట్టా రాజారెడ్డి, బాబు, అంజినప్ప, మల్లాపల్లి ఓబుళరెడ్డి, జయరామి రెడ్డి, రాజు, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

నేడు లేపాక్షి లో ఉచిత ఆరోగ్య శిబిరం..

విశాలాంధ్ర-లేపాక్షి : కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లేపాక్షి మండల జనసేన నాయకుడు లోకేష్ తెలిపారు. శనివారం ఉదయం ఈ శిబిరాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.

వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఆగళి : మండల పరిధిలోని కేంకేరా గ్రామంలో శుక్రవారం టీడీపీ నాయకులు రాజన్న కుమారుని నామకరణ వేడుకల్లో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరులు మాజీ సర్పంచ్ చంద్రప్ప, జడ్పిటిసి ఉమేన్స్ కన్వీనర్ కుమార్ స్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భర్త కావాలంటూ.. న్యాయపోరాటం చేస్తున్న మహిళ

విశాలాంధ్ర-పెనుకొండ : తన భర్త తనకు కావాలంటూ ఓ భార్య, భర్త ఇంటి ముందు న్యాయ పోరాటానికి దిగింది. మండల పరిధిలోని అడ్డ దాకులపల్లి గ్రామానికి చెందిన అంచినప్ప కుమారుడు అనిల్ తో గత మూడేళ్ల నుంచి ప్రేమ వ్యవహారము నడిపి ఈ ఏడాది జూన్ రెండవ తేదీన పెద్దలకు సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. తర్వాత అత్తమామలకు ఇష్టం లేక భార్య, భర్తలను విడదీసి భర్తను కనపడకుండా చేసినారని, తనకు భర్త కావాలని గోరంట్లకు చెందిన అంజనప్ప కుమార్తె మీనాక్షి న్యాయ పోరాటానికి దిగింది. తన బంధువులు, తన తల్లిదండ్రులతో కలిసి న్యాయం కావాలని, న్యాయపోరాటం చేస్తోంది. తన భర్తను తనకు కాకుండా అత్త మామలు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిందివ. ఈ విషయమై పుట్టపర్తి ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదుల దినోత్సవం ఫిర్యాదు చేయగా గోరంట్ల పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తనకు న్యాయం చేయనందున భర్త ఇంటి ఎదుట న్యాయపోరాటం చేస్తున్నానని బోరున విలపించింది. ఈ సంఘటనపై పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లను వివరణ అడగగా వారు పెనుకొండ పోలీస్‌స్టేషన్లో కాకుండా గోరంట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు చర్య తీసుకుంటామన్నారు. నాకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని న్యాయం పోరాటం చేస్తున్నది.

ఆలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు చోటివ్వడం హర్షనీయం

విశాలాంధ్ర-శింగనమల: ఆలయ కమిటీ లో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి టీడీపీబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ఆలయ కమిటీ పాలకవర్గంలో 15 సభ్యుల నుంచి 17 సభ్యులుగా పెంచేలా జీవోను సవరణ చేసి నాయీ బ్రాహ్మణుల నుంచి ఒకరిని ఆలయ పాలక కమిటీలో నామినేటెడ్ చేసేందుకు శాసనసభలో మంత్రివర్గం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి నాయీ బ్రాహ్మణులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి రుణపడి ఉంటామన్నారు. పార్టీ బీసీల పార్టీ అని మరొకసారి రుజువయిందని బీసీ ,ఏ కులానికి చెందిన నాయి బ్రాహ్మణులకు దేవాలయ పాలక వర్గం కమిటీల్లో సభ్యునిగా ఒకరికి అవకాశం కలిగించడం ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్ద పీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో ఆలయ పాలకవర్గాల్లో ఓ సభ్యునిగా నాయి బ్రాహ్మణులను నియమిస్తూ ఉత్తర్వు ఇచ్చినా సభ్యుల సంఖ్య పెంచలేదని దీనివల్ల పాలకవర్గ సభ్యుల్లోని రిజర్వేషన్ కింద బీసీలకు సంబంధించి నాయి బ్రాహ్మణులకు అవకాశం దక్కుతున్నప్పటికీ ఇతర బీసీలకు అవకాశం ఉండటం లేదని, ఇప్పుడు పెంచిన ఇద్దరు సభ్యులలో ఒకటి బ్రాహ్మణులకు మరొకటి నాయి బ్రాహ్మణులకు అవకాశం తప్పక దక్కుతుందన్నారు.

జాబ్ మేళాకు అపూర్వస్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ చదివిన 135 మంది నిరుద్యోగ అభ్య ర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా ప్రతిభను బట్టి 78 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై. సురేష్ బాబు మాట్లాడుతూ జాబ్ మేళా కార్యక్రమానికి టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తూట్ గ్రూప్, బెల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు కంపెనీలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీఎస్ఎస్డిసి మరియు సీడప్ చైర్మన్ దీపక్ రెడ్డి సూచనలు మేరకు ఈ జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి మేళాలలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ప్రస్తుత కాలంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని యువత వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత యువత ఉద్యోగ అవకాశాలు సాధించాలని తెలిపారు. ఎంపికైన పలువురు యువతీ యువకులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. కళాశాల అధ్యాపక బృందం ఎన్.సులోచన, అలియాఫ్ హుస్సేన్, ఏపీఎస్ఎస్ డిసి కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఇంచార్జ్ అనిల్, సీడప్ కోఆర్డినేటర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.